



మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

నేడు మళ్లీ గాంధీ అవసరం

- గాంధీ స్ఫూర్తితో మతసామరస్యాన్ని చాటాలి - మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

నేడు మళ్లీ గాంధీ అవసరం పెరిగిపోయిందని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం అన్నారు. గాంధీ స్ఫూర్తితో మతసామరస్యాన్ని చాటాలని పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జే ఎన్ శేషయ్య అధ్యక్షతన కర్నూలు లలిత కళా సమితిలో వర్తమాన పరిస్థితులు - మత సామరస్యం - ఆవశ్యకత అంశంపై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విఠపు బాలసుబ్రమణ్యం ప్రధాన వక్తగా హాజరై మాట్లాడుతూ దేశానికి సంబంధించిన స్పష్టత ప్రజలకు ఉండాలన్నారు. ఈ రోజు దేశాన్ని నిట్ట నిలువునా చీల్చాలనే ధోరణి వచ్చిందన్నారు. భారతీయులం అనే బదులు వాళ్లు, మనము అనే మాటలను తీసుకొచ్చారన్నారు. ప్రణాళికాబద్ధంగా అసత్యాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారన్నారు. భారత సంస్కృతి మహాప్రవాహం లాంటిదని, ఆ ప్రవాహాన్ని ముక్కలుగా చేయడం ఘోరమైన విషయమని అన్నారు. దుర్మార్గమైన ఆర్థిక విధానాలను కప్పిపుచ్చడానికి జనాలను మతం చుట్టూ తిప్పుతున్నారన్నారు. నిజంగా చరిత్రలో ఏం జరిగిందో చెప్పాలని, మంచిని తెలియజేయాలని అన్నారు. ఒకరి గురించి ఒకరు అర్థం చేసుకునే కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గాంధీ చివరి కాలంలో చేసింది అత్యద్భుత చరిత్ర అని అభివర్ణించారు. కలకత్తా గొడవల సమయంలో గాంధీ కీలకపాత్ర పోషించారన్నారు. దేశం ఒకటిగా ఉండాలని కోరుకున్న వ్యక్తి గాంధీ అని కొనియాడారు. బ్రిటిష్ వాళ్లకు లొంగిపోతున్నట్లు సావర్కర్ మూడు ఉత్తరాలు రాశారని, గాంధీ రాయమంటే క్షమాపణ పత్రాలను సావర్కర్ రాశారని రాజ్ నాథ్ సింగ్ చెప్పడం దుర్మార్గం అన్నారు. ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ జి.శంకర శర్మ మాట్లాడుతూ సత్యం అత్యంత శక్తివంతమైన ఆయుధమన్నారు. దాన్ని ఎలా వాడాలని గాంధీ చూపించాడన్నారు. అహింస మీద కూడా గాంధీ ముందుకెళ్లారన్నారు. మతాలన్నీ మానవత్వం మీద ఆధారపడి ఉన్నాయన్నారు. మనుషులు దిగజారుతున్న ప్రస్తుత సమాజంలో మతసామరస్యం అవసరమన్నారు. మతాన్ని ప్రజల మీద రుద్దాలనుకోవడం చాలా ప్రమాదం అన్నారు. రాజకీయ నాయకులు ఓట్ల కోసం మతతత్వాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. గాంధీ పేరు నిలబెట్టేలా అహింసను పాటించాలన్నారు. రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య మాట్లాడుతూ స్వాతంత్రం రాకుండా ఉన్నట్లయితే భయానక పరిస్థితుల్లో ఉండే వాళ్ళం అన్నారు. స్వాతంత్రం కోసం చాలామంది పాటుపడ్డారు కాబట్టి స్వేచ్ఛగా ఉన్నామన్నారు. దేశం అంతరంగికంగా పటిష్టంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని తెలిపారు. దేశ ఐక్యత అవసరం ఎంతో ఉందని, అందుకు అందరూ పాటుపడాలని తెలిపారు. సమావేశంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కో కన్వీనర్ ప్రసాద్ శర్మ పాల్గొన్నారు.



గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అతిథులు



విజేతలకు మెమొంటోలు అందజేస్తున్న అతిథులు

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సదస్సు సందర్భంగా తొలుత చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కర్నూలు చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులు మత సామరస్యంపై ప్రదర్శించిన నాటిక అందరినీ ఆలోచింపజేసింది. బాలల తాత బాపూజీ అంటూ చిన్నారుల నత్యం అలరించింది. సదస్సు అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొమెంటోలు బహూకరించారు.

ప్రజా పాటకు ప్రతిరూపం వాసు

- వాసు, నాగరాజు వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజానాట్యమండలి కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మిక కర్షక భవనంలో ఆర్ఎ.వాసు, ఎ.నాగరాజుల వర్ధంతి సభ ఎం.లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా నాయకులు..వాసు, నాగరాజుల కుటుంబ సభ్యులు వాసు, నాగరాజు ల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా కళాకారు లైన ఇద్దరు భౌతికంగా దూరమవడం ఉద్యమాలకు తీరని లోటని, వారి ఆశయాలను కొనసాగించడం కళాకారుల కర్తవ్యమని కొనియాడారు. పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు ఎంపీ.బసవరాజు మాట్లాడుతూ ప్రజా పాటకు పల్లవి,చరణాలుగా వారిద్దరు పనిచేశారని పాట ఉన్నంత వరకు వాళ్ళు చిరంజీవులు అని చెప్పారు. నేను పాటలు రాయడానికి వాసు నాకు స్ఫూర్తి అని జంద్యాల రఘుబాబు అన్నారు . సమాజంలో ఎన్ని అవకాశాలు ఉన్నా ప్రజా పోరుకు పోరాటాలకు తమ పాట,మాట, ఆటలను అందించిన ఇరువురు స్ఫూర్తి కలిగించిన వారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇ.పుల్లారెడ్డి పేర్కొన్నారు. సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు మాట్లాడుతూ బాల్య మిత్రుడు సహచర వాసు నిజంగా ధన్యజీవి అని రాష్ట్ర వ్యాప్తంగా అతని వర్ధంతిని నిర్వహించడం ఆయన త్యాగాన్ని తెలియ జేస్తుందన్నారు. పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈ.నాగరాజు మాట్లాడుతూ వాసన్న నా గురువని ఆయన బాధ్యత లు నేను నిర్వహిస్తున్నానని ఈ క్రమంలో పిఎన్ఎంకు ఒక ఆఫీస్ నిర్మించు కోవాలి అనుకుంటున్నామని. దానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఇంకా వివిధ సంస్థల రంగస్థల ప్రతినిదులు రమణారెడి,రాజశేఖర్, గాండ్ల లక్ష్మన్న, కేశన్, పార్వతయ్య, బీసన్న, రవి, శంకర్, హార్మోనియం మాస్టర్ వెనటేశ్వర్లు తదితరులు పద్యాలాపన చేశారు. పిఎన్ఎం కళాకారులు పి. బతుకన్న, చిట్టీ, సుబ్బారాయుడు, నాగసుంకన్న, బాలు, రామకృష్ణ, ఎంసి.ఆనంద్, సరిత, లక్ష్మీ, అక్షయ, వాసు సతీమణి ఆర్ఎ.సుజాత నాగరాజు సతీమణి ఎ.సుశీలమ్మ, వారి కుటుంబ సభ్యులు వివిధ కళా సంస్థల ప్రతినిదులు పాల్గొన్నారు.



పాటలు పాడుతున్న ప్రజానాట్య మండలి కళాకారులు

ఉపాధి ద్వారా వలసల నివారణ : జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గ్రామాల్లో ఉపాధి కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకం ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. సోమవారం లక్ష్మీపురం జగన్నాథ గట్టులోని జిల్లా శిక్షణ కేంద్రంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఎపిడిలు, ఎపిఒలు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2005 వ సంవత్సరంలో చట్టం రూపంలో అమలులోకి తీసుకొని వచ్చారని పేర్కొన్నారు. గ్రామంలోనే ఉపాధి కల్పించి గ్రామ స్వరాజ్యం తీసుకుని వచ్చేంత అద్భుతమైన పథకమని అన్నారు. అంతేకాక గ్రామాల్లో ఈ పథకం కింద ఎన్నో పనులు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా ఈ పథకం కింద చేపట్టిన ప్రతి పని ఉపయోగపడే విధంగా ఉండాలని పనులను ఎంపిక చేసే విషయంలో అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కార్యక్రమానికి ముందుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జాయింట్ కలెక్టర్ ప్రారంభించిన అనంతరం రక్తదానం చేసిన డ్వామా సిబ్బందికి వాలంటరీ బ్లడ్ డొనేషన్ సర్టిఫికేట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి , ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, సిపిఒ అప్పలకొండ, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నాగ శివలీల, డిఎఫ్ఒ శివశంకర్ రెడ్డి, డిపిఒ నాగరాజు నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెసి నారపురెడ్డి మౌర్య

పంచాయతీలకు రూ. 20 లక్షల నిధులివ్వాలి

- సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని గ్రామపంచాయతీలకు రూ.20 లక్షలు చొప్పున నిధులు ఇవ్వాలని ఎపి పంచాయతీ రాజ్ చాంబర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ గాంధీ విగ్రహం సమీపంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నల్ల వస్త్రాలు ధరించి నిరసన తెలిపారు. బిర్రు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలోకే సచివాలయాలను వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావాలన్నారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలే వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి నిధులను సర్పంచుల ద్వారానే నేరుగా ఖర్చు చేయించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలకు అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జైపాల్, రాష్ట్ర కార్యదర్శి భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార దర్శి రామచంద్రుడు జిల్లా ఉపాధ్యక్షులు భాగ్యరత్న ,జిల్లా సహాయ కార్యదర్శి బాలపీరా, అధికార ప్రతినిధి దామోదర్ రెడ్డి, సర్పంచుల సంఘం నాయకులు ప్రవీణ్, రాజేశ్వర్ గౌడ్, లక్ష్మి నారాయణ, పెద్దినేని పెద్దన్న, సింగారం రామ సుబ్బయ్య, గొందిపర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి

- ఉప్పు సత్యాగ్రహం విగ్రహావిష్కరణ
- నివాళులర్పించిన కర్నూలు ఎంపి ,ఎమ్మెల్యేలు, జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ / కార్పొరేషన్

జాతిపిత మహాత్మా గాంధీజీ ఆశయాల సాధనకు అందరూ కృషి చేయాలని కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి కర్నూలు ఎంపీ డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, డాక్టర్ సుధాకర్, నగర బివై రామయ్య, జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్, భార్గవ తేజ పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపి మాట్లాడుతూ గాంధీజీ నడిపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. అనంతరం "ఉప్పు సత్యాగ్రహం" (దండి మార్చ్) విగ్రహాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, వివిధ సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాంభూపాల్ చౌదరి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వై.రామేశ్వర్ రెడ్డి, వి.సుమంత్ చౌదరి, సెక్రెటరీ పి.ఈశ్వరయ్య, ఉపాధ్యక్షురాలు షేక్ పర్వీన్ జబీనా, నగరపాలక సంస్థ సిబ్బంది, వివిధ సంఘాల నాయకుల చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో

ప్రజా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. బంగారు గాంధీ చిత్రపటానికి ప్రజాపరిరక్షణ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బలరాం గౌరవ సలహాదారుడు పద్మానంద యోగి, నాయకులు శకుంతల, డేవిడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ నిరాశ్రయ కేంద్రంలో మహిళలకు ఉచితంగా పండ్లు, స్నానపు సబ్బులు, పేస్టులు, బ్రెడ్లు అందజేశారు. సేక్షావలి , డేవిడ్, పురుషోత్తమ, శివమణి పాల్గొన్నారు.

క్లస్టర్ వర్సిటీలో : క్లస్టర్ యూనివర్సిటీలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ రిజిస్టర్ శ్రీనివాసులు సిల్వర్ జూబ్లీ కళాశాల కెవిఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ బివి సుబ్రహ్మణ్య కుమార్ డాక్టర్ ఇందిరా శాంతిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉర్దూ వర్సిటీలో : డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జెఎండి.షఫీ, ఎన్ఎస్ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటప్ప, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పాల్ కృపాకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ఉప్పు సత్యాగ్రహం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు, మేయర్ , జెసి



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అభిషేక్, మెడికవర్ సిబ్బంది

మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రజాశక్తి ఎడిషన్ 20వ వార్షికోత్సవం సందర్భంగా కర్నూలు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజాశక్తి సిబ్బందికి, విలేకరులకు గాంధీ జయంతి రోజున ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ వైస్‌ప్రసిడెండ్ మహేశ్వర్‌రెడ్డి, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపులో మెడికవర్‌హాస్పిటల్ క్యాంపు మేనేజర్ జిలాని, డాక్టర్ అభిషేక్, ల్యాబ్‌టెక్నీషియన్ మహేష్, నర్సులు మనస్విని, సుప్రజ పాల్గొన్నారు. బిపి, షుగర్, ఇసిజి, ఎల్ఎఫ్‌టి, ఆర్ఎఫ్‌టి, లిపిడ్‌ప్రొఫైల్, బ్లెడ్‌స్కీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎడిషన్ ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య మాట్లాడుతూ ప్రజాశక్తి కర్నూలు ఎడిషన్ 2023లో ఏర్పడిందని 20 యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా మెడికల్ క్యాంపు, సిబ్బందికి, విలేకరులకు వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎడిషన్ కమిటీ సభ్యులు ఎం.మంగయ్య, ఎం.రాజు, ఎల్లాగౌడ్, బుక్‌హౌజ్ ఇన్‌చార్జి మధు, నంద్యాల, ఎమ్మిగనూరు డివిజన్ ఇన్‌ఛార్జులు మల్లికార్జున, సిబ్బంది ఆయా విభాగాల సిబ్బంది, విలేకరులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

గాంధీ విగ్రహానికి క్లాప్ డ్రైవర్ల వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

క్లాప్ డ్రైవర్లను విధుల్లోకి తీసుకొని పెండింగ్ జీతాలు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్. నరసింహులు, డి.అబ్దుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బతుకన్న, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. ఆనంద్ బాబు , వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గురు శేఖర్, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జె.నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాముడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.సుధాకరప్ప, అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకులు పి.గోపాల్, సిఐటియు నగర కార్యదర్శులు సిహెచ్.సాయిబాబా మారెళ్ళ రామాంజనేయులు మాట్లాడుతూ క్లాప్ డ్రైవర్లకు పెండింగ్ జీతాలు ఇచ్చి విధుల్లోకి తీసుకోవాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు న్యాయం జరగకపోతే ఈ ఉద్యమం జిల్లా వ్యాప్తపోరాటంగా మారుతుందని హెచ్చరించారు. సిఐటియు ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ కార్యదర్శి మహమూద్, కుమార్, కెవిపిఎస్ నగర అధ్యక్షులు జి. యేసు రాజు,జిల్లా నాయకులు రోశయ్య, పాల్గొన్నారు.

సమరశీల పోరాటాలు నడుపుదాం

కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆవిర్భవించిన గత 24 సంవత్సరాల కాలంలో నడుపుకొచ్చిన సామాజిక ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తూ. సమస్యలు పరిష్కారం అయ్యేదాకా మరింత సమరశీలంగా ఉద్యమిద్దామని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు పిలుపునిచ్చారు. సోమవారం కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం కర్నూలు బుధవారు పేట కెవిపిఎస్ జిల్లా కార్యాలయం ఆవరణలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, షరీన్ నగర్ పూలే అంబేద్కర్ కూడలిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పిఎస్.రాధాకృష్ణ జెండాలను ఆవిష్కరించారు. ప్రజలకు సామాజిక ఉద్యమ శుభాకాంక్షలు తెలిపారు. బుధవార పేట, షరీన్ నగర్ లలో కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ అధ్యక్షులు ఆర్.రమణ, కర్నూలు న్యూ సిటీ అధ్యక్షులు యేసు రాజు అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను ఉద్దేశించి పిఎస్ రాధాకృష్ణ, ఎండి. ఆనంద్ బాబు, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ, కెవిపిఎస్ జిల్లా మహిళా నాయకులు డి.విజయమ్మ, జిల్లా నాయకులు ఎస్. చిన్న రోషన్న, టి.లక్ష్మి నారాయణ మాట్లాడారు. సామాజిక ఉద్యమ పోరాటాల చరిత్ర కలిగిన సంఘం కెవిపిఎస్ అని, సంఘం ఏర్పడ్డ ఈ 24 ఏళ్లలో రాజ్యం మరిచిన రాజ్యాంగపు హక్కులను దళితులకు అందించ డానికి , అంటరానితనం నిర్మూలనకు ఎన్నో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ 25వ పడిలో వాటిని మరింత తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే దళిత రక్షణ యాత్ర పేరుతో కలిసి వచ్చిన సంఘాలను కలుపుకొని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి దాకా ఉద్యమాన్ని ప్రారంభించామని, ఈ ఉద్యమాన్ని దేశం మొత్తం విస్తరింపజేయిస్తామన్నారు. డిసెంబర్ 4న దేశ రాజధాని ఢిల్లీలో దళితులంతా ఐక్యంగా ప్రజాస్వామ్యవాదుల సహకారంతో హక్కుల కోసం గర్జించేందుకు సిద్ధం కావాలన్నారు. కెవిపిఎస్ నాయకులు ప్రదీప్, యోగానంద్, మోహన్, చింటు, శరత్, విజయ్, రాఘవ, ఈశ్వర్, మధు, ప్రభాకర్, దేవదాసు, మైబు, మునిస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.



జండావిష్కరణ చేసిన ఎండి.ఆనంద్‌బాబు

అహింసా మర్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

గాంధీజీ అనుసరించిన అహింస మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్ అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి , లాల్ బహదూర్ శాస్త్రి జయంతులనును పురస్కరించుకొని ఎస్పి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్ర పటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎస్పి మాట్లాడుతూ... మహాత్మ గాంధి ఆశ యాలకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. అహింసా మార్గంలో నడిచి, దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదన్నారు. కుటుంబాలకు, పిల్లలకు గాంధిజీ అహింసా మార్గాలు, సిద్ధాంతాలను తెలపాలన్నారు. ఎఆర్ డిఎస్పి ఇలియాజ్ బాషా, సిఐలు ప్రసాద్, శ్రీనివాస రెడ్డి, అబ్దుల్ గౌస్, రామయ్యనాయుడు, జాన్సన్ , ఆర్ఐ రమణ ఉన్నారు.



గాంధీజీకి, లాల్ బహుదూర్ శాస్త్రీలకు ఎస్పి నివాళి

ఎంపిడిఒ కార్యాలయంలో : కర్నూలు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి వాసు వెంకటేశ్వరమ్మ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపిడిఒ అజం ఖాన్, సర్పంచి విద్యా సాగర్, మాజీ మండల ఉపధ్యక్షుడు ధర్మవరం వాసు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ సౌజన్యంతో స్వచ్ఛభారత్

కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరంలోని కట్టమంచి రామలింగారెడ్డి స్మారక నగర పాలక ఉన్నత పాఠశాల. ఎపిఎస్‌పి క్యాంప్, కర్నూలులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ బ్రాంచ్ ఆఫీస్-1. కర్నూలు వారి సిబ్బంది సౌజన్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.వెంకటరెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం లేఖా మీనన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ ఆర్‌బిఒ-1 కర్నూలు, వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. రీజనల్ బ్రాంచ్ ఆఫీస్, కర్నూలు ఆర్ఎం. సూర్య ప్రకాష్, చీఫ్ మేనేజర్, హెచ్ ఆర్ సివిఆర్ ప్రసాద్ , మేనేజర్ హెచ్‌ఆర్ ఎంఎస్.సురేష్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ డిజిఎస్ జియాఉర్ రెహమాన్, ఎస్‌బిఐ వెంకటరమణ కాలనీ, బ్రాంచ్ మేనేజర్ డి.శివశంకర్ , ఎపిఎస్‌పి రెండవ బెటా లియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. మహబూబ్ బాషా, పాఠశాల పేరెంట్స్ కమిటి సభ్యులు ఎస్.కరీముల్లా, డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గాంధీకి నివాళ్లు అర్పిస్తున్న ఎంపిపి వెంకటేశ్వరమ్మ



ఎస్‌బిఐ ఆధ్వర్యంలో గాంధీజీకి, లాల్‌బహుదూర్‌శాస్త్రీ చిత్రపటాలకు నివాళ్లు అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



దీక్షలో పాల్గొన్న గౌరుచరిత,మల్లెల రాజశేఖర్, జనసేన నేత సురేష్, మహిళలు

చంద్రబాబు అరెస్టుకు ఖండన

గౌరు దంపతుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను ఖండిస్తూ సోమవారం గౌరు దంపతుల స్వగృహం మాధవీ నగర్‌లో కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. అంతకు దీక్షలో టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి, ఉలిందకొండ ఇవి.రమణ, నాయకులు మాదేష్, ధనుంజయ, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, కేతురు మధు, లక్ష్మీపురం మారెన్న, శేఖర్, ఐటిడిపి మురళి మోహన్, దొడ్డిపాడు ఖాజా హుస్సేన్, పెద్దటేకూరు సురేష్, అర్బన్ నాయకులు బీసన్న, పిజి వెంకటేష్, రవి, వెంకట స్వామి, సులేమాన్, ఖాద్రీ పాల్గొన్నారు.

మరోసారి గెలుస్తా మంత్రి పదవి కొడతా

కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ధీమా

ప్రజాశక్తి-సి బెళగల్

వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా టికెట్ వస్తుందని, గెలిచి ఆ వెంటనే మంత్రి పదవి దక్కించుకుంటానని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సి.బెళగల్‌లో సచివాలయం, ఆర్‌బికె నూతన భవనాలను ప్రారంభించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం ముందు గాంధీ విగ్రహానికి పూలమాలలు అర్పించి మాట్లాడారు. 40 కేసులు ఉన్నందువలనే టిడిపి నేత చంద్రబాబు జైలుకెల్లారని, లోకేష్‌ను త్వరలో అరెస్టు చేస్తారని చెప్పారు. పవన్ కళ్యాణ్ కు రాజకీయ అవగాహన లేదని అన్నారు. గాంధీజీ కళలు కన్న స్వరాజ్యం వైసిపి ప్రభుత్వంలో నెరవేరిందని దేశంలోనే ఎపి గర్వించదగ్గ విషయమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ఎన్నో పథకాలు వైసిపిని, తనను గెలిపిస్తాయని, మంత్రినైతే కోడుమూరు నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. తహసీల్దార్ శేషఫణి, ఇఒఆర్‌డి సందీప్, ఇంచార్జి ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎంపిపి బొంతల మునెప్ప, ఎఒ మల్లేష్ కుమార్, ఎంపిటిసి ఈరన్న గౌడ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్ఎం బాషా,ఎల్లెల్సి చైర్మన్ చిన్న కొండయ్య, సచివాలయం మండల కన్వీనర్ తులసి రెడ్డి, నాయకులు జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,కంపాటి రాఘవ రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశులు

వేదవతి నిర్మాణ పనులు చేపట్టాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు ప్రాంత ప్రజల సాగు, తాగు నీటి కోసం తక్షణమే వేదవతి రిజర్వాయర్ నిర్మాణ పనులు చేపట్టాలని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు డిమాండ్ చేశారు. సోమవారం జ్యోతిబసు భవన్‌లో కృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశులు, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి మాట్లాడారు. రాష్ట్రంలో కర్నూలు జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందని తెలిపారు. ఆలూరు అన్ని రంగాల్లోనూ పూర్తిగా వెనుకబడి, కరువు విలయతాండవం చేస్తోందన్నారు. ఈ ప్రాంతంలో శాశ్వత కరువు నివారణ జరగాలంటే నీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్యాసంస్థలు అభివృద్ధి చేయాలని కోరారు. ఆలూరు ప్రాంతంలో ప్రవహిస్తున్న వేదవతి (హగరి) నదిపై వేదవతి ప్రాజెక్టు 8 టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని దశాబ్దాలుగా వామపక్షాలు, ప్రజాసంఘాల పోరాటాలు నిర్వహించాయని తెలిపారు. ఫలితంగా గత చంద్రబాబు ప్రభుత్వం 4 టిఎంసిలకు కుదించి ప్రాజెక్టు నిర్మాణానికి ఆమోదం తెలిపి రూ.1989 కోట్లు ఖర్చవుతాయని తొలి విడతగా సర్వే చేసి, టెండర్లు పిలిచారని చెప్పారు. అనంతరం వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాలుగేళ్లలో తగినంత నిధులు కేటాయించకపోవడంతో తూతూమంత్రంగా పనులు మొదలై ప్రస్తుతం నిలిచిపోయాయని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదంటే పాలకుల చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 80 వేల ఎకరాలకు సాగునీరు, 253 గ్రామాలకు తాగునీరు ఇవ్వవచ్చని తెలిపారు. వేదవతి ప్రాజెక్టు పనులు ప్రారంభించి, నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, భూములు ఎక్కువగా కోల్పోతున్న బిలేహాల్ రైతులకు భూమికి భూమి ఇచ్చి, ఐదు సెంట్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 9, 10, 11న నిట్రవట్టి గ్రామం పంప్ హౌస్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బిలేహాల్, దేవరగట్టు, కొత్తపేట, కరిడిగుడ్డం, హులేబీడు, తుంబలబీడు, పెద్దహోతూరు గ్రామం నుంచి ఆలూరుకు చేరుకుంటుందని చెప్పారు. తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. పాదయాత్రతో పాటు ధర్నాలో రైతులు, యువత పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు రాధాకృష్ణ, నారాయణ స్వామి, షాకీర్, నాగరాజు, మైనా, షేకున్‌బీ, గోవర్ధన్ పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం


గాంధీకి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

చంద్రబాబే కాదు.. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, అవినీతి, అక్రమాలు చేస్తే ఎవరినీ చట్టం వదలదని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వి.తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ వార్డు సచివాలయం, ఆర్‌బికె, వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలను టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి హయాంలో అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడ్డారని మండిపడ్డారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని నిరూపించుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధే లక్ష్యంగా వీలైనంత వరకు మంచి చేశామని, ఇంకా జరగాల్సి ఉందని చెప్పారు. 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని, తాను నాలుగో సారి కూడా ఎమ్మెల్యే కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జి విశ్వనాథ్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, మండల విద్యాధికారులు మోహనుద్దీన్, రాఘున్న, ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, ఎఇఒ నరసింహ, రేఖా మాధురి, సర్పంచి వీరారెడ్డి, ఎంపిటిసి చిన్నన్న ఉన్నారు.

'నిధులను లాగేసుకోవడం అన్యాయం'

ఆలూరు : రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చి పంచాయతీ నిధులు లాగేసుకోవడం అన్యాయమని ఆలూరు, మొలగవల్లి, మరకట్టు సర్పంచులు అరుణ దేవి, మోహన్ రాజ్, ఎల్లప్ప విమర్శించారు. సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సర్పంచులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పంచాయతీ నిధులను కాజేసిన దౌర్భాగ్య ప్రభుత్వానికి మంచి బుద్ధి ఇవ్వాలని సర్పంచులు నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మౌనంగా మోకాళ్ల నిలబడి నిరసన దీక్ష చేపట్టారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్, మొలగవల్లి ఉప సర్పంచి ఎంపి.రంగన్న, మనేకుర్తి సర్పంచి తనయుడు దేవేంద్ర పాల్గొన్నారు.

ఆదోని, ఎమ్మిగనూరులో ఎన్ఐఎ సోదాలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో సోమవారం తెల్లవారుజామున నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) అధికారులు సోదాలు నిర్వహించారు. పట్టణంలోని ఎస్‌కెడి కాలనీలో నివాసముండే న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు యుజి.శ్రీనివాసులు ఇంటిని ఎన్ఐఎ అధికారులు చుట్టుముట్టారు. తలుపు తట్టి నిద్రలేపి ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో బీరువాలు, అలమరాలు, ఇతర పెట్టెలను తనిఖీ చేసి, ప్రతి వస్తువును, పుస్తకాలను పరిశీలించారు. తెల్లవారుజాము నుంచి ఉదయం 7 గంటల వరకు ఏకధాటిగా సోదాలు నిర్వహించారు. తెల్లవారుజామున నిద్ర లేపి ఇంట్లోకి చొరబడడంతో దొంగలేమోనని భయపడ్డామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏ నేరం చేయని తమ కుటుంబంపైకి ఇలా రావడం ఏమిటని కుటుంబ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుజి.శ్రీనివాసులు మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా పాలన చేయనప్పుడు లోపాలను ఎత్తి చూపడం తమ నైజమన్నారు. ప్రభుత్వాల తప్పిదాలను, పాలకుల అక్రమాలను లేవనెత్తుతున్నారన్న నెపంతోనే ప్రజాస్వామ్యవాదులైన తమపై ఎన్ఐఎతో దాడులు చేయించారని తెలిపారు. తాము ప్రజా జీవితంలో 40 ఏళ్లుగా పని చేస్తున్నామన్నారు. ఇంట్లో తనిఖీలు నిర్వహించి విప్లవ సాహిత్యానికి సంబంధించిన పది పుస్తకాలను, సెల్ ఫోన్‌ను, కరపత్రాలను తీసుకెళ్లారని తెలిపారు. బ్యాంకు పుస్తకాలు, బ్యాంకు వివరాలను సీజ్ చేశారని చెప్పారు. వచ్చేనెల 8న హైదరాబాదులో ఉండే ఎన్ఐఎ కార్యాలయానికి రావాలని నోటీసు ఇచ్చారన్నారు. లోకల్ పోలీసులతో పాటు ఎన్ఐఎ అధికారులు సుమారు 15 మంది వచ్చారని వివరించారు. పగటి సమయంలో వచ్చినా సహకరించే వారమని, దొంగలు, అవినీతిపరుల్లాగా తెల్లవారుజామున రావడం సమంజసం కాదని అభ్యంతర వ్యక్తం చేశారు.

ప్రజాస్వామ్య వాదుల గొంతునొక్కడమే

- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్

మానవ హక్కుల కోసం పోరాడుతున్న వారి గొంతుకను నొక్కడమే ఎన్ఐఎ పనా. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల గొంతుకగా, మానవ హక్కుల కోసం పరితపిస్తున్న ప్రజాస్వామ్య వాదులకు బహుమతి ఇదేనా..? ఇలాంటి ఘటనలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి. ఆదోనిలో ప్రజలకు అండగా నిలుస్తూ కోర్టు కేసులను వాదిస్తూ సామాన్యునిగా బతికే శ్రీనివాసులుకు నోటీసు ఇచ్చి అక్రమంగా వ్యవహరించడం సిగ్గు చేటు.

ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీ నగర్ మీసేవ కేంద్రం వద్ద నివాసం ఉంటున్న మానవ హక్కుల వేదిక (హెచ్‌ఆర్‌ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి యుకె.దేవేంద్ర బాబు ఇంట్లో ఎన్ఐఎ అధికారులు సోదాలు నిర్వహించారు. దేవేంద్రబాబు ఇంటికి ఎన్ఐఎ అధికారి జక్కా ఓబులేసుతో ముగ్గురు ఎన్ఐఎ అధికారులు, స్థానిక సిఐ మధుసూదన్ రావు, ఎస్ఐ మస్తాన్ వలీ, 20 మంది పోలీసులు ఉదయం 5.30 గంటలకు వెళ్లారు. ఇంట్లోకి వెళ్లి మంచిపట్‌లో కేసు ఘటనపై తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని, వాటికి సమాధానం చెప్పాలని సిఆర్‌పి 160 కింద నోటీసు ఇచ్చారు. దేవేంద్రబాబు ఇంటిని తనిఖీ చేసి 2 సెల్ ఫోన్లు, ఇంట్లో లభించిన మానవ హక్కుల వేదిక సంస్థకు చెందిన మార్క్సిజం మాస పత్రికలను సీజ్ చేశారు. ఈనెల 8న హైదరాబాద్‌లోని ఎన్ఐఎ కార్యాలయానికి వచ్చి తాము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని నోటీసు ఇచ్చారు. ఎన్ఐఎ అధికారులు మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు. అనంతరం దేవేంద్రబాబు మాట్లాడారు. గతంలో ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఓ కేసు కు సంబంధించి ఇద్దరిని అరెస్టు చేశారని తెలిపారు. వారిని విడిపించడానికి వెళ్లిన తనతో పాటు మరో వ్యక్తిని పోలీసులు నిర్బంధించారని చెప్పారు. ఇది చట్ట విరుద్ధమని ఆత్మకూరు కోర్టులో డీఎస్పీ, సిఐ, ఎస్ఐపై ప్రయివేట్ కేసు వేసినట్లు తెలిపారు. వీరిపై విచారణ చేయాలని, ఎస్పీని విచారణ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చి 8 నెలలైందని చెప్పారు. ఎస్పీ రాకుండా వారికి తెలియకుండా ఆదేశాలను తొక్కి పెడుతున్నారని తెలిపారు. సామాన్యులపై నిర్బంధాలు మానుకొని అసలైన నేరస్తులను పట్టుకోవాలని కోరారు. అప్పుడే పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం ఏర్పడుతుందన్నారు.


ఆదోనిలో చిందరవందరగా పడి ఉన్న పుస్తకాలు

సైకో జగన్ పోవాలి

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

రాష్ట్రంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేని ఈ సైకో జగన్ పాలన పోవాలని, చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి రిలే నిరాహార దీక్ష చేపట్టారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో టిడిపి నాయకులు నిరాహార దీక్ష చేపట్టారు. గాంధీ జయంతి సందర్భంగా టిడిపి ఆదేశాల మేరకు రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు, ఢిల్లీలో లోకేష్, రాజమండ్రిలో నారా భువనేశ్వరి చేస్తున్న సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాల వేసి నివాళులర్పించారు. దీక్షలో కూర్చున్న తిక్కారెడ్డికి, నాయకులకు మండల మాజీ అధ్యక్షులు రాఘవేణమ్మ పూలమాలలు వేశారు. అంతకుముందు కీర్తిశేషులు ఎన్‌టి.రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయంత్రం దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామి, పెద్దకడబూరు మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, మాధవరం పైబావి కృష్ణ మోహన్ రెడ్డి, పన్నగ నాగశయన స్వామి, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, కొండగేని వీరారెడ్డి, పంపాపతి, తెలుగు మహిళ అధ్యక్షులు మాలపల్లి రాగవేణమ్మ, వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరద్వాజ్ శెట్టి, మీడియా ఇన్‌ఛార్జీ విజయ రామిరెడ్డి, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, వగరూరు అబ్దుల్ సాబ్, పవన్ కుమార్ రెడ్డి, కేశన్న, భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నక్కి వెంకటేష్, ఎస్సీ సెల్ నాయకులు మారెప్ప, ఏబు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు హనుమంతు, బసవరాజు, రామచంద్ర, పెద్దిరెడ్డి, మధు, రాజు పాల్గొన్నారు. **ఆదోని**లో టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర దీక్షలు చేపట్టారు. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దీక్షలకు కూర్చున్నారు. దీక్షలో 1వ వార్డు కౌన్సిలర్ పార్వతి, అంజూ సి గాంధీ, డాక్టర్ ఉషారాణి, తేజేశ్వరి, మౌనిక, నాగవేణి, రక్షిత రెడ్డి, రేణుక, ఇందు, సి.లావణ్య కూర్చున్నారు. గాంధీ జయంతి సందర్భంగా కార్యకర్త శివ గాంధీ వేషం వేసుకొని శిబిరం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గాంధీ వేషంలో ఉన్న వ్యక్తికి కళ్లకు గంతలు కట్టుకొని మీనాక్షి నాయుడు, నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం అందజేశారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు అధ్యక్షత వహించారు. టిడిపి కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు, సిద్ధార్థ్ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నాయకులు బుద్ధారెడ్డి, జయరామ్, వాల్మీకి తిమ్మప్ప, రంగస్వామి నాయుడు, లక్ష్మీనారాయణ, బసాపురం రామస్వామి, గోపాల్, సత్యన్న, ఆరేకల్ రామకృష్ణ, సలకలకొండ ప్రతాప్, శివప్ప, సబ్బు, సాదాపురం శేఖర్, మదిరే వీరేష్, చాగి మల్లి, వీరేంద్ర పాల్గొన్నారు. ఆదోనిలోని 14వ వార్డు కార్వాన్ పేట మాజీ కౌన్సిలర్ బాలాజీ దీక్షకు సంఘీభావంగా 7 నుంచి 7.05 గంటల వరకు రాత్రి లైట్లు ఆఫ్ చేసి కొవ్వొత్తులతో ఇళ్ల దగ్గర చంద్రబాబు, భువనమ్మకు సంఘీభావం తెలిపారు. **ఎమ్మిగనూరు**లో 20వ రోజూ నిరాహార దీక్షలు కొనసాగించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ఈరన్న గౌడ్‌తో న్యాయవాదులు రామకృష్ణ నాయుడు, రషీద్, నర్సి రెడ్డిలు సోమప్ప సర్కిల్‌లో నిరాహార దీక్షల్లో కూర్చున్నారు. సుందర్ రాజు, కొండయ్య చౌదరి, రామదాసు గౌడ్, దయాసాగర్, మల్లికార్జున, కలీముల్లా, మిఠాయి నరసింహులు, డీలర్ ఈరన్న, దామ నరసింహులు, పార్లపల్లి భీమ రాయుడు, మధుబాబు, మిన్నెల్లా, కలీముల్లా, బంద నవాజ్, పార్లపల్లి మల్లికార్జున, కొండన్న గౌడ్, శంకర్ గౌడ్, కోటేకల్ ఖాజా, కటారి రాజేంద్ర, దాదావలీ, మునీర్, సలీం, సలాం, గౌస్, నజీర్, హుసేన్ పీరా అల్తాఫ్, బోయ రంగన్న, జయన్న, అంబేద్కర్, అబ్దుల్లా, నాగుర్ బాష, వడ్డే కృష్ణ, శిల్పి భాస్కర్, జహంగీర్, పట్టా నాగరాజు, డాక్యుమెంటరీ రైటర్ రవి, కందనాతి కేశన్న, నాగేష్ ఆచారి, ఈశ్వర్, నాగలదిన్నె తిమ్మప్ప, దేవేంద్ర, అయ్యాలప్ప, అంజి, బోయ రంగన్న పాల్గొన్నారు. **ఆలూరు**లో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షకు మహిళలు మద్దతు తెలిపారు. మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ, నారాయణ రెడ్డి, ఆదాం, సర్పంచులు అరుణ దేవి, మోహన్ రాజ్, ఎల్లప్ప, మండల కన్వీనర్లు అశోక్ యాదవ్, షేక్షావలీ, వెంకటస్వామి గౌడ్ నిరసన దీక్ష చేపట్టారు. అంతకు ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి జిల్లా నాయకులు నరసప్ప, భాస్కర్ నాయుడు, నాగరాజు, సోమశేఖర్ నాయుడు, కొమ్ము రామాంజి, బెంగళూరు కిషోర్, మాజీ వైస్ ఎంపిపి వెంకటేష్, దేవేంద్రప్ప, మల్కన్న, గూళ్యం రామాంజినేయులు, ఎల్లప్ప, జిలన్ బాషా, పులకేశి రెడ్డి, గోపాల్, హరినాథ్, అంజి, రాము యాదవ్, రాజు పాల్గొన్నారు. అలాగే టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి, సతీమణి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో గాంధీ వేషధారణతో మహిళలు పాల్గొని పట్టణ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్లబ్ కాంప్లెక్స్ ఆవరణలో నిరాహారదీక్ష చేపట్టి వారు మాట్లాడారు. కరుణాకర్ పాల్గొన్నారు. **నందవరం**లో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయి, టిడిపి నాయకులతో కలిసి 5 నిమిషాల పాటు ఇంట్లోని లైట్లన్నీ ఆర్పేసి కొవ్వొత్తులను వెలిగించి నిరసన చేపట్టారు.


మంత్రాలయంలో తిక్కారెడ్డికి పూలమాల వేస్తున్న రాఘవేణమ్మ


గాంధీ వేషధారణలో ఉన్న వ్యక్తికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు


ఆలూరులో మాట్లాడుతున్న కోట్లసుజాతమ్మ


నందవరంలో నిరసన తెలుపుతున్న నాయకులు


అభినందిస్తున్న కుటుంబ సభ్యులు

ప్రజా సేవే లక్ష్యం

- ఎంబిబిఎస్ సీటు సాధించిన షేక్ సమ్రీన్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజలకు సేవ చేసుకోవడమే తన లక్ష్యమని రేషన్ డీలర్ల దంపతుల కుమార్తె షేక్ సమ్రీన్ సోమవారం తెలిపారు. పట్టణంలోని మునెప్ప నగర్ కాలనీకి చెందిన ఎస్.మహబూబ్ బాషా, షహనాజ్ బేగం దంపతుల కుమార్తె కన్వీనర్ కోటలో (ప్రభుత్వ కోటలోని ఎ క్యాట్‌లో) ఎంబిబిఎస్ సీటు సాధించారు. నీట్ పరీక్షలో 456 మార్కులు సాధించి తిరుపతిలోని బాలాజీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. బీసీఈ ముస్లిం, మైనారిటీ క్యాటగిరిలో ఎన్‌సిసి విభాగంలో సీటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తన తండ్రి, రేషన్ డీలర్‌గా ప్రజలకు సేవ అందించడం, తమ బాబాయి రషీద్ అడ్వకేట్ న్యాయపోరాటంలో పేదలకు సేవలు అందించడం తనకు ఆదర్శమన్నారు. తమ పిన్ని సైనస్ బేగం సచివాలయంలోని వెల్ఫేర్ విభాగంలో సేవలందిస్తున్నారన్నారు. మేనమామలు మక్బుల్ పాషా, షేక్ హుస్సేన్, అబ్దుల్ సమ్మద్ సలహాలు, సూచనలు తన విజయానికి తోడ్పడ్డాయని తెలిపారు. అవ్వ తాత షేక్ బడే బీ, షేక్ మాబు సాబ్, పెద్దమ్మ, పెద్దనాన్న సాబెరా బేగం, అహ్మద్ బాష, మేనత్త, మామ ఆర్.మహబూబ్‌బీ రస్త సుభాన్, జారుద్దీన్, సమీనా, తమ్ముళ్లు షేక్, ఎమ్‌డి.కైఫ్, షౌకత్, అన్నయ్యలు అబ్బాస్, అనుమాలిక్, చెల్లెలు ముస్విరా, సదాఫ్ అభినందించారు.

ప్రజల ముంగిటికే వైద్య సేవలు

నందవరం : పేదల ముగింటికే ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు వైసిపి ప్రభుత్వం కృషి చేస్తోందని వైసిపి బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, ముగతి సర్పంచి విరుపాక్షిరెడ్డి తెలిపారు. సోమవారం ముగతిలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో భాగంగా సిహెచ్‌ఒ దీపిక ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా సర్పంచి విరుపాక్షిరెడ్డికి ఆరోగ్య పరీక్షలు చేశారు. వైసిపి నాయకులు రాఘవరెడ్డి, తారకరాముడు, జయరాముడు, వెంకటేష్, పెద్దకడబూరయ్య, సోమేశ్ పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

ప్రజాశక్తి - ఆదోని

జాతిపిత మహాత్మ గాంధీజీ 154వ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, సీనియర్ సహాయకులు రామచంద్ర, ఆర్‌ఐ జయరాం రెడ్డి, జూనియర్ సహాయకులు ఉదయ్, విఆర్‌ఒ రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు. **టిడిపి ఆధ్వర్యంలో** పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి ర్యాలీగా వెళ్లి మున్సిపల్ పార్కు వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు. ఆదోనిలోని **మిల్టన్ పాఠశాల**లో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు కరస్పాండెంట్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సి.నాగరాజు, రమేష్ నాయుడు, నరసింహులు, సత్య, వీరచంద్ర యాదవ్, సుంకన్న, మహాదేవప్ప, గోపాల్, హనుమన్న, రామాంజి, జంబులయ్య, చిరంజీవి, రామ్మోహన్ రెడ్డి, రాములు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పెద్దహరివాణం బ్లడ్ డోనర్స్ యూత్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కన్నడ పాఠశాలలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ సత్యవతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డిప్యూటీ తహశీల్దార్ రజినీకాంత్ రెడ్డి, సర్పంచి హెచ్.రాము, మాజీ సర్పంచులు ఆదినారాయణ రెడ్డి, రాఘవేంద్ర చారి, వైసిపి నాయకులు మెడికల్ నాగరాజ్, గర్జప్ప, హనుమంతప్ప, వీరేష్, బాలప్ప, మల్లప్ప, కుప్పలదొడ్డి రాజా, తిప్పన్న, ఈరప్ప, వీరేష్, మల్లిరెడ్డి, సంతోష్, మధు, నాగరాజు, బ్లడ్ డోనర్స్ యూత్ సభ్యులు పరమేష్, జంబునాథ, గర్జప్ప, రామన్న, అయ్యన్న, హెచ్‌కె.మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శులు నాగరాజ్, షేక్ అహ్మద్, ఎంఎన్‌హెచ్‌పి లక్ష్మీనారాయణ, ఎఎన్‌ఎంలు పుష్పలత, లక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పి కృష్ణవేణి, విఆర్‌ఒలు తిరుమల రెడ్డి, రాజశేఖర్ గౌడ్, బసవరాజ్ పాల్గొన్నారు. అలాగే ఎంపిడిఒ కార్యాలయంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపిడిఒ గీతావాణి, ఎంఇఒలు శివరాములు, శ్రీనివాసులు, ఇన్‌ఛార్జీ ఇఒఆర్‌డి నాగరాజ్, సీనియర్ అసిస్టెంట్ వీరభద్రప్ప పాల్గొన్నారు. అలాగే మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో గాంధీ విగ్రహానికి ఎస్‌ఎ-ఎస్‌ఆర్‌కెవి (ఎంసి) సొసైటీ సభ్యులు ఆదినారాయణ రెడ్డి, రమేష్, పంపాపతి, గ్రామ అభ్యుదయ సంఘం అధ్యక్షులు రాము ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచి రాము, వైసిపి నాయకులు మెడికల్ నాగరాజు, మల్లిరెడ్డి, గ్రామస్తులు దశరథ రెడ్డి, రంజాన్, శేఖర్, పరమేష్, రామన్న, మాలింగ, మరిస్వామి, నారాయణ, భీమా పాల్గొన్నారు. **హాలహర్వి** మండలం పచ్చరపల్లి గ్రామంలో భగత్ సింగ్ యూత్ బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పచ్చరపల్లి జనార్ధన, గ్రామ పెద్దలు నరసప్ప, విశ్వనాథ్, హంపయ్య, ఈరన్న, నవరాజ్, భీమేష్, రామకృష్ణ, మనోజ్, నరసింహ పాల్గొన్నారు. **చిప్పగిరి** మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత మారయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిప్పగిరి సచివాలయంలో సర్పంచి గోవిందరాజులు, ఇఒఆర్‌డి నాగభూషణం, నేమకల్‌లోని గాంధీ విగ్రహానికి సర్పంచి ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బాలన్న పూలమాల వేసి నివాళులర్పించారు. రామదుర్గంలో సర్పంచి రోహిణి, పంచాయతీ కార్యదర్శి సిసింద్రీలు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. **పెద్దకడబూరు**లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు బి.ఆనంద్ రాజ్, నాయకులు బొగ్గుల పరమేష్, జగతప్ప, నాగరాజు, ఎస్సీ సెల్ మండల నాయకులు చిరంజీవి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప పాల్గొన్నారు. **ఆస్పరి**లో సర్పంచి రాధమ్మ, కెడిసిసి జిల్లా డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ ఛైర్మన్ గోవర్ధన, జడ్‌పిటిసి దొరబాబు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్ పెద్దయ్య, వైస్ సర్పంచి వెంకటేశ్వరమ్మ, సిఇఒ అశోక్, కేశవరెడ్డి, పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు, వైసిపి నాయకులు ప్రకాష్, శ్రీరాములు, గఫూర్, విశ్వనాథ్ రెడ్డి, అలీ, బాలరాజు, శంకర్ పాల్గొన్నారు. **కౌతాళం**లోని ప్రతిభా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పాఠశాల సెక్రటరీ సయ్యద్ మైనుద్దీన్, ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరి, పాఠశాల ఇన్‌ఛార్జీలు జయలక్ష్మి, రాజు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **దేవనకొండ** మండలం కప్పట్రాళ్ల గ్రామ సచివాలయంలో గాంధీ జయంతి వేడుకలను వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిటిసి రూపమ్మ, సెక్రటరీ నాగార్జున, సచివాలయ సిబ్బంది వీర శేఖర్, శివలింగప్ప, వైసిపి నాయకులు రాజశేఖర్, ఎర్రమల, తిప్పన్న, ఉరుకుంద గౌడ్, మల్లికార్జున పాల్గొన్నారు.


ఆదోనిలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ఫీల్డ్ అసిస్టెంట్‌కు ఉత్తమ ప్రతిభ పురస్కారం

ప్రజాశక్తి - చిప్పగిరి

ఉపాధి పనుల్లో ప్రతిభ కనపరిచిన చిప్పగిరి మండలం నేమకల్ గ్రామానికి చెందిన ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి ప్రసాద్ సోమవారం గాంధీ జయంతి సందర్భంగా కర్నూలులో జెసి నారపురెడ్డి మౌర్య చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన పనులను ఎప్పటికప్పుడు వంద శాతం పూర్తయ్యేలా ప్రణాళికను సిద్ధం చేసుకుంటానన్నారు. అందుకు అనుగుణంగా పనులు కూడా ఏ మాత్రం పెండింగ్ లేకుండా చేపట్టినట్లు తెలిపారు. ఉత్తమ ప్రశంసా పత్రం పొందడం మర్చిపోలేని రోజన్నారు. తనకు సహకరించిన అధికారులకు, ఎపిఒ మాధవ శంకర్‌కు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ప్రోత్సాహంతో పని చేస్తానన్నారు. **హొళగుంద** మండలంలో అన్ని విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు జెసి నారపురెడ్డి మౌర్య, డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి అవార్డులు అందజేశారు. ఇంజినీర్ కన్సల్టెంట్ కెబి.సూర్య ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్ పుల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్‌కు అవార్డు అందజేశారు. ఆలూరు క్లస్టర్ ఏపీడీ పకీరప్ప, ఏపీఓ భక్తవత్సలం, పాల్గొన్నారు. **దేవనకొండ** మండలం తెర్నేకల్ పంచాయతీ ఉపాధి హామీ చట్టం క్షేత్ర సహాయకుడు మధు జెసి చేతులమీదుగా ప్రతిభా అవార్డు అందుకున్నారు. ఉపాధి హామీ చట్టం కూలీలకు అధిక పనిదినాలు కల్పించినందుకు అవార్డు అందుకున్నట్లు ఎపిఒ కృష్ణమూర్తి తెలిపారు.


పురస్కారం అందుకుంటున్న ఆవుల మారుతి ప్రసాద్

'సమస్యల పరిష్కారానికి దిక్సూచి లియాఫీ'

ఎమ్మిగనూరు : ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి లియాఫీ దిక్సూచిలా పని చేస్తోందని లియాఫీ సీనియర్ జోనల్ నాయకులు రమేష్, రంగస్వామి, డివిజన్ నాయకులు హరినాథ్, బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఆర్థిక కార్యదర్శి జెకె.శివరాముడు పేర్కొన్నారు. సోమవారం ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో లియాఫీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముందుగా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రాట్యుటీ పెంపుదలకు, ఏజెంట్ల టర్మ్ ఇన్సూరెన్స్ పెంపుదలకు నిరంతరం పోరాటం చేసిందన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.





సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గాంధీ జయంతి

పేదల ఇళ్లు కూల్చితే సహించేది లేదు



కలెక్టరేట్ వద్ద నిరసన ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, బాధితులు

- కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా
- బాధితులకు న్యాయం చేస్తామని తహసీల్దార్ హామీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రోడ్డు విస్తరణ పేరుతో నంద్యాల పట్టణం బొగ్గులైన్, ఇస్లాంపేట ఏరియాలో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను పోలీసుల అండతో దౌర్జన్యంగా కూల్చివేయడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట బాధితులతో ధర్నా చేశారు. బాధితులు నంద్యాల ఎంపీ, ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా బయలుదేరడంతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ప్రత్యామ్నాయం చూపాక ఇళ్లను ఖాళీ చేయించాలని, కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని, బాధితులకు న్యాయం చేయాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. నాగరాజు, సీనియర్ నాయకులు తోటమద్దులు, పట్టణ కార్యదర్శి పుల్ల నరసింహ, కార్యదర్శి వర్గ సభ్యులు దర్శనం లక్ష్మణ్, కోశాధికారి వెంకట లింగం తదితరులు మాట్లాడారు. కూలీలతో చేసుకొని జీవనం సాగిస్తున్న పేదలపై పోలీసుల అండతో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పేదల ఇళ్లను కూల్చడం దుర్మార్గమన్నారు. బొగ్గుల లైన్, ఇస్లాంపేట ప్రజలకు ఇళ్ల స్థలాలు చూపించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను బలవంతంగా ఖాళీ చేయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే, ఎంపీని హెచ్చరించారు. ఇన్ని ఏళ్లుగా పట్టించుకోకుండా అంత తొందరగా ఇళ్ల కూల్చాల్సిన అవసరం ఏమొచ్చిందని వారు ప్రశ్నించారు. కేవలం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఆస్తులకు విలువ పెంచడానికే అధికారులు ఎంపీ మాటలు విని ఇళ్లు తొలగిస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఇక్కడ



సిపిఎం నాయకులు, బాధితులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

నుండి వెళ్లాలని చెప్పడం అధికారులకు తగదన్నారు. బాధితులకు న్యాయం చేయాలని, కూల్చిన ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం చూపిన తరువాతనే ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ కోరారు. డివైఎఫ్ఐ నాయకులు ఓ.లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల తహసీల్దార్ శ్రీనివాసులు ధర్నా వద్దకు వచ్చి ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చే తీరుతామని అంతవరకు ఖాళీ చేయొద్దని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

ఎంపీ, ఎమ్మెల్యే ఇళ్లు ముట్టడిస్తాం : కాంగ్రెస్

బాధితులకు ప్రత్యామ్నాయం చూపకపోతే ఎంపి, ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడిస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జె.లక్ష్మినరసింహ యాదవ్ హెచ్చరించారు. ఆయన బాధితులను పరామర్శించారు. కూల్చి వేసిన ఇళ్లను సందర్శించారు. సంఘటన వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యామ్నాయం చూపకుండా హడావిడిగా వచ్చి ఇళ్లను కూల్చడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల తీరును ఖండించారు. ఎమ్మెల్యే, ఎంపీ ఈ సంఘటన పైన స్పందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే బాధితులకు నష్టపరిహారం చెల్లించి, పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చి ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. ఎంపీ హాస్పిటల్ అభివృద్ధి కొరకే ఇక్కడ పేదలు ఉండకూడదనే దురుద్దేశ్యంతోనే ఇళ్ల కూల్చారని ఆయన ఆరోపించారు. ప్రత్యామ్నాయం గా వారికి రేకుల షెడ్లు నిర్మించాలని, రూ. రెండు లక్షలు నష్టపరిహారం కింద తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య ,మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పఠాన్ హబీబ్ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ స్టేట్ సెక్రెటరీ శంసుల్ హక్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు , నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగలింగం తదితరులు పాల్గొన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు జె. లక్ష్మీ నరసింహ

గాంధీ మార్గాన్ని రాజకీయ నేతలు అనుసరించాలి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండలంలో సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని నిర్వహించారు. గాంధీ పార్క్ నందు డివైఎఫ్ఐ నాయకుడు సీతారాం అధ్యక్షతన గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామ రాజ్యాన్ని తీసుకువస్తే రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయకుండా, గ్రామపంచాయతీ నిధులను పక్కదారి మళ్లించి గాంధీజీ కలలను నిర్వీర్యం చేస్తోందన్నారు. గాంధీజీ మార్గంను నేటి రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి వకీర్ సాహెబ్, ఈశ్వరమ్మ, సిఐటియు జిల్లా నాయకులు కె భాస్కర్ రెడ్డి, టి గోపాలకృష్ణ, మహిళా సంఘం నాయకులు ఎస్ బీబీ, ఉషమ్మ, లక్ష్మీదేవి, రాఘవేంద్ర, రాజు, స్వాములు, పకీరయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో.. నంద్యాల : గ్రంథాలయంలో సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు.

సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీనివాస మూర్తి, చిన్నయ్య సూరి సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ రమణమూర్తి గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఎన్జీవో సంఘ ప్రతినిధులు మణిశేఖర్ రెడ్డి హుస్సేన్ రెడ్డి తదితరులు గాంధీ, శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ కిషోర్ ఉపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి ,శేషఫణి , నీలం వెంకటేశ్వర్లు రఫీ ,మహబూబ్ బాషా, నరేంద్ర తదితరులు గాంధీ జీవిత విశేషాలపై కవితలు వినిపించారు.



గాంధీ, శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నేతలు

గాంధీ ఆశయాలను అలవర్చుకోవాలి



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అలవర్చుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. సోమవారం మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరిం చుకొని నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిషా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అహింసా మార్గంలో నడిచి దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను అలవర్చుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని అన్నారు. మహాత్మా గాంధీ జీవితం ప్రపంచా నికే స్ఫూర్తిదాయకమన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఆ మహనీయుడిని తలచుకోవడం జరుగుతోందన్నారు. గాంధీ మహాత్ముడు నేర్పించిన సిద్ధాంతాలు, ఆదర్శాలను ఆదర్శంగా తీసు కోవడంతో పాటు భావితరాలవారు తుచ తప్పకుండా పాటించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సంకల్పాన్ని సాకారం చేసిన ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్న సదుద్దేశంతో గ్రామాల్లోనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలన్నీ ప్రజలందరికీ అందించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో.. శాంతియుత సమాజ స్థాపనకు అహింసా మార్గమే అందరికీ ఆచరణీయమని జిల్లా ఎస్పీ కె. రఘు వీర్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి. వెంకట రాముడు, ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డీస్పీ రంగముని, స్పెషల్ బ్రాంచ్ డీస్పీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం :** సత్యం, అహింస, శాంతి ఆయుధాలతో గాంధీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపారని శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పెద్దిరాజు అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా ఆయన పరిపాలన భవన ప్రాంగణంలో పలువురు అధికారులు, సిబ్బంది కలిసి గాంధీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, సహాయ కమిషనర్ హెచ్ జి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సున్నిపెంట ఐటిడిఎ కార్యాలయములో ఐటిడిఎ పిఒ బి. రవీంద్రారెడ్డి గాంధీ విగ్రహమునకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ సేవలను పిఒ కొనియాడారు. అనంతరం స్వచ్ఛాతాహే సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలిపి పిచ్చి మొక్కలు, చెత్త చెదారం తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.యస్, యస్. కుమార్, ఏ. సురేష్ కుమార్, బి.వి.శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** ప్రజలు భాగస్వామ్యంతో ఉపాధి పనులను గుర్తించడం జరుగుతుందని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రారెడ్డి తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతి ఆవరణంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తులసమ్మ అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేసారు. ఈ గ్రామసభలో పిడి మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచ్,పంచాయితీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది,ఉపాధి సిబ్బంది పర్యటించి పనులను గుర్తించడం జరుగుతుందని అన్నారు. ఉపాధి కూలీలకు 100 రోజుల పనిదినాలను కల్పిస్తామన్నారు. ప్రభుత్వం 97 రకాల పనులకు అనుమతులు మంజూరు చేసిందన్నారు. వీటిలో ఆయా గ్రామాల్లో అనువుగా ఉన్న ఉపాధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. ఉపాధి హామి పథకలో ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యం ఇచ్చేలా రైతులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అనంతరం ఉత్తమ పారిశుధ్య కార్మికురాలుగా రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన కమలమ్మను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు,వార్డు సభ్యులు బ్రాందిన్,షరీఫ్,నారా ఓబులేసు,షబ్బీర్,ఏపిడి సాంబశివరావు,ఈఓఆర్డి సుదర్శన్ రావు,ఏపిఓ నిర్మల,పంచాయతీ,ఉపాధి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు ఉపకారగారంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సబ్ జైల్లో సూపరింటెండెంట్ మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడారు. **ఆళ్లగడ్డ:** ఆళ్లగడ్డ పట్టణ ఆర్యవైశ్య సంఘం, తాలూకా ప్రైవేట్ పాఠశాలల సంఘం, రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వైపిపిఎం కళాశాల సమీపంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశా లల సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష, విశ్వశాంతి పాఠ శాల కరస్పాండెంట్ శ్రీనాథ్ రెడ్డి, విజ్ఞాన భారతి సుబ్రహ్మణ్యం, ఆవోపా వెం కటసుబ్బయ్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ రామసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **దూదేకుల సంఘం ఆధ్వర్యంలో...** గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు, బాలింతలకు బ్రెడ్లు,పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం నాయకులు దస్తగిరి (దత్తు), న్యాయవాది ఖాజా హుస్సేన్, ఎల్ఐసి ఖాసీం వలి, షాజహాన్, బాబయ్య, బాబు, నాగన్న, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** తాసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి, విఆర్ఓ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. **ఆత్మకూరు:** గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమవుతుందని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా, కో ఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్ పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వారు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి, మున్సిపల్ కార్మికులకు శాలువలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు పాణ్యం పార్వతి, రంగస్వామి, షఫీ ఉల్లా, **మిగతా 6వ పేజీలో...**



సమావేశంలో మాట్లాడుతున్న వి. ఏసురత్నం

స్కావెంజర్స్‌కు వేతనాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో పనిచేసే స్కావెంజర్స్‌కు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నంద్యాలలోని సిఐటియు కార్యాలయంలో స్కావెంజర్స్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో వి. ఏసు రత్నం, స్కావెంజర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శేషమ్మ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా స్కావెంజర్స్‌కు వేతనాలు పెంచాలని, ప్రభుత్వం నెలనెలా వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్స్‌కు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వము ఇప్పుడు ఇస్తున్న అతి తక్కువ వేతనాలు 6000 రూపాయలు కుటుంబాల పోషణకు ఏమాత్రం చనిపోవడం లేదని పేర్కొన్నారు. పాఠశాలల్లో చిన్నపిల్లలకు సేవలు చేస్తూ మరుగుదొడ్లను క్లీన్ చేస్తూ స్కూలు శుభ్రంగా ఉంచుతూ ప్రజలకు ప్రభుత్వానికి సేవలు చేస్తున్న స్కావెంజర్స్‌కు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు లేకుండా చూడాలన్నారు. స్కావెంజర్స్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిం పచేయాలని కోరారు. స్కావెంజర్స్‌కు రూ.16 వేలకు వేతనం పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చిట్టెమ్మ, వెంకటేశ్వరమ్మ, మేరమ్మ, దేవదాసు, తదితరులు పాల్గొన్నారు.

దేశెట్టి శ్రీనివాసులుకు సన్మానం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

చిత్రలేఖనంలో జాతీయ బంగారు నంది అవార్డు అందుకున్న అందుకున్న దేశెట్టి శ్రీనివా సులను సోమవారం నాడు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ మెమోరియల్ హైస్కూల్ ఆవరణమునందు పూర్వ విద్యార్థుల సంఘం, నూతన విద్యార్థుల సంఘం వారు సన్మానించారు. ఈ సందర్భంగా దేశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ. గాంధీ జయంతి సందర్భం గా సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు అల్వాల రామ్మూర్తి, సత్యం, కట్ట మంచి జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఆధ్వర్యంలో 'సత్యమేవ జయతే' సత్యాగ్రహ దీక్షలు



టిడిపి దీక్షలకు మద్దతు తెలుపుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు మల్యాల రాజశేఖర్

ప్రజాశక్తి - విలేకరులు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకుడి అరెస్టును నిరసిస్తూ చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రాజమండ్రిలో చేపట్టిన దీక్షలకు సంఘీభావంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా టిడిపి శ్రేణులు దీక్షలను చేపట్టారు.

బనగానపల్లె : ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో నారా భువనేశ్వరి చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగాబీసీ జనార్దన్ రెడ్డి, ఆయన సతీమణి బిసి ఇందిరా, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి దీక్షలు నిర్వహించారు. దీక్షలకు టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బాజీ చౌదరి సంఘీభావం తెలిపారు. మొదట టిడిపి కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి నాయకులు, కార్యకర్తలు నల్ల బెలూన్లతో నిరసన తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నిరాహార దీక్షలో కూర్చున్నారు. అనంతరంబీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడారు. టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ నంద్యాల జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు బొబ్బల గోపాల్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పివి కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, పట్టణ ఉప సర్పంచ్ బురా నుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** టిడిపి నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసనగా వెళ్లి నివాళులు అర్పించారు. సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావం క్యాండిల్ వెలుతురులో ర్యాలీగా వెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కొత్తపల్లి మండల నాయకులు కర్నాటి శివా రెడ్డి, తెదేపా గ్రామ అధ్యక్షురాలు సరళ,లక్ష్మి దేవమ్మ,అనూష,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **డోన్:** డోన్ పట్టణంలో డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి వారి సతీమణి మల్లీశ్వరమ్మల ఆధ్వర్యంలో సత్యమేవ జయతే దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పద్మావతమ్మ,కటారుకొండ మర్రి శ్రీరాములు గారి సతీమణి రామాంజినమ్మ, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ లక్ష్మీపార్వతమ్మ, బేతంచేర్ల మండలం టిడిపి అధ్యక్షులు ఉన్నాం ఎల్లనాగయ్య, చిన్నమ్మ, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున క్రిష్ణ వేణి,తిరుమలేష్ చౌదరి ఉమ,బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావళి చౌదరి జోష్నా, క్లస్టర్ ఇంచార్జ్ బుగ్గనపల్లె రమేష్ రమాదేవి, అడ్వకేట్ క్రిష్ణప్రసాద్ లావణ్య,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ క్రిష్టియన్ సెల్ కమిటీ నాయకులు మేకల నాగరాజు తదితరులు సంఘీభావం తెలిపారు. **మహానంది:** సత్యమేవ జయతే దీక్షకు సంఘీభావంగా టిడిపి నాయకులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉల్లి మధు యూనిట్ ఇన్చార్జి కాకర్ల శివ,ఐటీడీపీ ఇన్చార్జి పెద్ది నాగ శేఖర్, నాగరాజు, శ్రీరాములు, మద్దిలేటి, శివ, రాముడు, మౌలాలి, శివయ్య,సతీష్, బద్రి పలువురు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలో టిడిపి నేతలు దీక్షా శిబిరం నుండి పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. శ్రీశైలం నియోజకవర్గం మహాశక్తి కన్వీనర్ గంగాదేవి నాయకురాలు సరోజ, లక్ష్మమ్మ, సుజాత, శ్రీశైలం నియోజకవర్గం సమన్వయ కర్త బన్నూరు రామలింగారెడ్డి తదితరుల పాల్గొన్నారు. **చాగలమర్రి :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్ బాష ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు సత్యమేవ జయతే కార్యక్ర మానికి మద్దతు పలికారు. చాగలమర్రిలోని గాంధీ సెంటర్‌కు చేరుకొని గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించి నిరసన తెలియజేశారు.

సత్యమేవ జయతే దీక్షలో భూమా అఖిలప్రియ



సత్యమేవ జయతే దీక్షలో మాట్లాడుతున్న భూమా

ఆళ్లగడ్డ : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలో చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షకు మద్దతుగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్ర బాబు అరెస్టుతో నంద్యాల నుండే వైసిపి పతనం ఆరంభమైందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. **లోకేష్ దీక్షలో ఆళ్లగడ్డ యువ నాయకులు :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఢిల్లీలో నారా లోకేష్ చేపట్టిన ఒకరోజు నిరాహార దీక్షలో మద్దతుగా యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్‌లు పాల్గొన్నారు.

నంద్యాలలో వేర్వేరుగా సత్యమేవ జయతే సత్యాగ్రహ దీక్షలు..

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా చేపట్టిన సత్యమేవ జయతే సత్యాగ్రహ దీక్షలు తెలుగుదేశం పార్టీ నాయకులు వేర్వేరుగా చేపట్టారు. నంద్యాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నంద్యాల నియోజకవర్గం ఇంచార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లు వేరు వేరుగా సత్యమేవ జయతే పేరుతో సత్యాగ్రహ దీక్షలు చేపట్టారు. నారా భువనేశ్వరి చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు సంఘీభా వంగా నంద్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా భూమా ఆధ్వర్యంలో దీక్ష జరిగింది. ఈ దీక్ష శిబిరం వద్ద గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, ప్రముఖ సీనియర్ న్యాయవాది రామచంద్ర రావు, మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, నియోజకవర్గం నాయకులు నివాళులర్పించి వినతిపత్రం అందించారు.

మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో ఖలీల్ టాకీస్ ఆవరణంలో సత్యమేవ జయతే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ దీక్షల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఐక్యంగా కలిసి కట్టుగా ఉండి పోరాడాల్సిన సమయంలో ఇదేమి పద్ధతి అంటూ టిడిపి సానుభూతిపరులు చర్చించుకుంటున్నారు. నంద్యాల లో చంద్రబాబు అరెస్టు అయిన ఇంకా వీరిలో మార్పు రాకపోవడం పట్ల కార్యకర్తలు, అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నాయకుల్లో మార్పు రావాలని అందరూ ఐక్యతగా ఉన్నట్లు ప్రజల్లో నమ్మకం కలిగించాలని కోరుకుంటున్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఐ.ఎం.ఎ. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి

మహిళా వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి - నంద్యాల

గాంధీ జయంతి పురస్కరించుకుని స్థానిక కసెట్టి వెంకటసుబ్బమ్మ బాలాజీ మర్చంట్ కళ్యాణ మండపంలో మహిళా విభాగం ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం సహకారంతో బాలాజీ కళ్యాణ మండపం ఆవరణలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవం తమైంది. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ మహిళలు, పిల్లల కోసం మొత్తం మహిళా స్పెషలిస్ట్ వైద్యులు వివిధ విభాగాలకు చెందిన వారు పాల్గొని వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నర్మదా, డాక్టర్ మాధవి, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగమణి, డాక్టర్ అరుణకుమారి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, రాష్ట్ర మహిళా మిషన్ పింక్ హెల్త్ విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

'మళ్లీ జగనే కావాలి': అంబటి గురువిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల



'మళ్లీ జగనే కావాలి మళ్ళీ జగనే రావాలి' విజయవంతం చేయాలని వైసిపి నాయకులు అంబటి గురువి రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మళ్లీ జగనే కావాలి మళ్ళీ జగనే రావాలి కార్యక్రమాన్ని వైయస్సార్ పార్టీ నాయకులు మండల సమావేశం ఈనెల 6న కొలిమిగుండ్ల మండల కేంద్రం లోని సాయి సదన్ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే కాటసాని ఆధ్వర్యంలో నిర్వహించడ జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా వైయస్సార్ పార్టీ కో ఆర్డినేటర్ లు అకేపాటి అమర్నాథ్ రెడ్డి,మాజీ మంత్రి,ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి నంద్యాల జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు కాటసాని రాం భూపాల్ రెడ్డి పాల్గొంటారన్నారు. ఆయా మండల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీ లు, సర్పంచ్‌లు, నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



ఆర్ ఏ వాసు. నాగరాజు చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శ్రమజీవుల పాటలు ఉన్నంతవరకు

వాసు, నాగరాజులను మరువలేము

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రమజీవుల పాటలు ఉన్నంతవరకు ఆర్. ఎ.వాసు, ఏ నాగరాజు లను మరువలేమని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, సీనియర్ గాయకుడు కేజే చంద్రశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ లు అన్నారు. సోమవారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్ నందు ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆర్ఏ వాసు, నాగరాజుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఊరు మనదిరా, వాటర్ వార్ గోవిందా గోవిందా, మల్లె మొగ్గలు తదితర నాటికలతో ప్రజా వ్యతిరేక విధానాలపె ప్రజలను చైతన్యం పరిచడంలో వీరి పాత్ర కీలకమై నదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు శేషు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు మా బాష, కార్యదర్శి వీరన్న, నాయకులు సిఐటియు పట్టణ కార్యదర్శి డి రామ్ నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎన్. స్వాములు, ఐలు నాయకులు భాస్కర్, అక్కిరాజు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు బొల్లు ప్రసాద్, భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి షేక్ ఇస్మాయిల్,నాయకులు మహమ్మద్ నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



ప్రమాదంలో క్షతగాత్రులు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలో కృష్ణరావుపేట గ్రామ సమీపంలో కర్నూల్ టు గుంటూరు ప్రధాన రహదారిపై ఆటో అదుపుతప్పి జరిగిన ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల మేరకు ఆత్మకూరు మండలం నల్ల కాలువ గ్రామానికి చెందిన జై సూర్య కుటుంబ సభ్యులు నరేష్, ప్రమీల కర్నూల్ వైపు నుండి తమ సొంత ఊరికి ఆత్మకూరు వైపు వస్తుండగా తుమ్మలూరు గ్రామానికి చెందిన నాగన్న మోటార్ సైకిల్ పై తన పొలం నుండి సడన్‌గా రోడ్డుపైకి రావడంతో ఆటో డ్రైవర్ మోటార్ సైకిల్‌ను తప్పించే క్రమంలో అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్నవారికి తీవ్రగాయాలు అయ్యాయి. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నారు.

తేలు కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రుద్రవరం

మండల పరిధి లోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు(28)అనే వ్యక్తికి తేలు కాటుకు కోలుకోలేక సోమవారం మృతి చెందాడు. వివరాల మేరకు ఆదివారం గ్రామానికి చెందిన బాల సుబ్బన్న కుమారుడు శ్రీనివాసులు పశువుల మేత కోసం కళ్ళంలోకి వెళ్లి పశుగ్రాసాన్నివామి నుంచి తీస్తుండగా తేలుకాటు వేసింది. తీవ్ర అస్వస్థకు గురైన అతన్ని వెంటనే 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారన్నారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తము ఆళ్లగడ్డ ప్రభుత్వ

రాష్ట్రంలో రాక్షస పాలన : టిడిపి

ప్రజాశక్తి - నందికొట్కూరు

రాష్ట్రంలో రాక్షస పాలనకు త్వరలోనే ప్రజలు స్వస్తి పలకబోతున్నా రని నందికొట్కూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నంద్యాల జిల్లా తెదేపా మాజీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం నందికొ ట్కూరు పట్టణంలోని అల్లూరు రోడ్డులో ఉన్న ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్‌లో భవన నిర్మాణ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనాన్ని మాజీ మండల అధ్యక్షుడు వీరం ప్రసాదరెడ్డి అధ్యక్షతన నంద్యాల పార్లమెంటు ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ మద్యం, ఇసుక వ్యాపారం, చేస్తున్నది సిఎం జగనేననిఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలే చెబుతున్నారని ఆరోపించారు. వైసిపి పాలనతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టీడీపీ నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి, జయసూర్య, గంజాయి నాగముని, కాత రమేష్ రెడ్డి,మూర్తుజావాలి, షకీల్ అహ్మద్, లాయర్ జాకీర్ హుస్సేన్, పలుచాని మహేశ్వర రెడ్డి, గిరీశ్వర్ రెడ్డి, జనార్ధన్, వెంకటేశ్వర్లు యాదవ్, రసూల్, ఖలీల్ బేగ్, జమీల్, జయాకర్, అనిల్ కుమార్, ప్రభు కుమార్, బ్రహ్మయ్య, పైజుల్లా, కళాఖర్, నిమ్మకాయల మోహన్, రాజు, రగడ,వివిధ మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన నేతలు, బాలకృష్ణ అభిమానులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



అభివాదం తెలుపుతున్న మాండ్ర శివానందరెడ్డి తదితరులు



కల్వటాల వాసులను పరామర్శించిన బిసి రాజారెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కలవటాలకు గ్రామవాసులు పెండ్లి పత్రికలు వెళ్లి తుండగా అవుకు సమీపంలో వద్ద రోడ్డు ప్రమాదానికి గురైన కొలిమిగుండ్ల మండలం కల్వటాల వాసులను బనగానపల్లె మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పరామర్శించారు. కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామానికీ చెందిన టీడీపీ నాయకులు రామమోహన్ రెడ్డి,చౌడయ్య లు పెళ్లి పత్రికలు పంపిణీ చేసేందుకు మోటార్ సైకిల్ పై వెళ తుండగా కొలిమిగుండ్ల వద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదములో రామ్మోహన్ రెడ్డి ,చౌడయ్య లు తీవ్రంగా గాయపడగా బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆసుపత్రికి చేరుకొని వారిని పరామర్శించారు. ప్రమాద సంఘటన గురించి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్థానిక ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను హైదరాబాద్ కు తరలించారు. బిసి రాజారెడ్డి వెంట కల్వటాల కామినేని సర్పంచ్ కృష్ణా రంగారెడ్డి కామినేని రామ్మోహన్ రెడ్డి,గ్రామ టీడీపీ నాయకులు ఉన్నారు.

సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - ఆత్మకూర్

బిజెపి అధికారంలోకి దళితుల హక్కులపై దాడి జరుగుతోందని సామాజిక న్యాయం కోసం ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని కెవిపియస్ జిల్లా సహాయకాదర్శి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం నాడు సుదర్శన వర్మ స్మారక భవనం దగ్గర కెవిపిఎస్ జెండాను సీనియర్ పాత్రికేయులు కేజే జోసెఫ్ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల సమస్యలు రాజకీయ పార్టీల అజెండాగా మారే విధంగా పోరాటాలను నిర్వహించాలని అన్నారు. పున్నయ్య కమిషన్ సిఫారసులు నేటికీ అమలు కావడం లేదని, దళితుల సమస్యలను అన్ని గ్రామాలలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు ప్రసాద్ బాబు యాదవ్, అడ్వకేట్ అంకిరాజు, డాలు వెంకటేశ్వర్లు, సాము లు, రణధీర్, రామ్‌నాయక్, ఇస్మాయిల్ శేషు తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి - నంద్యాల

స్థానిక శ్రీ రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న రాయలసీమ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్లో మొత్తం 5 జట్లు పాల్గొన్నాయి. మొదటి స్థానంలో రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్టు నిలిచి వరుసగా పదవసారి టైటిల్‌ని సొంతం చేసుకుంది. 2వ స్థానంలో నేషనల్ డిగ్రీ కళాశాల, 3వ స్థానంలో శంకర డిగ్రీ కళాశాల, బసిరెడ్డి డిగ్రీ కళాశాల జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ పోటీల్లో గెలుపుఓటమిలు సహజమన్నారు. ఇంకా సాధన చేస్తే ముందుకు వెళ్లగరని తెలిపారు. గెలిచిన వారిని అభినందిస్తూ ఇలాగే ఇంకా మంచి సాధన చేసి మన రాష్ట్రానికి, మన దేశానికి బంగారు పథకాలు తేవాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్, స్పోర్ట్స్ మేనేజర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయంతో వరుసగా పదవ సారి టైటిల్ కైవసం చేసుకోవడం జరిగిందని, అలానే ఉమెన్స్ షటిల్ బ్యాడ్మింటన్ సౌత్ జోన్‌లో రామకృష్ణ డిగ్రీ కళాశాల అర్హత సాధించిందని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె.వి.రవి కిషోర్ ను కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు.



విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న నాయకులు

కేంద్ర, రాష్ట్రాలు గాడ్సే వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి-డోన్

కేంద్ర ప్రభుత్వం, తెలుగు రెండు రాష్ట్రాలు గాడ్సే వారసత్వాన్ని కొన సాగిస్తున్నాయని ఐఎఫ్‌టియు నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంగ నాయకులు అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రంగనాయకులు మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున గాడ్సే వారసత్వ ప్రభుత్వ ఎన్ఐఏ పోలీసులు రెండు తెలుగు రాష్ట్రాలలో హక్కుల, ప్రజా సంఘాల నాయకుల ఇండ్లపై చేస్తున్న దాడులు నిర్వహించడం దారుణం అన్నారు. ప్రజాస్వామికవాదులపై దాడులను వెంటనే నిలిపి వేయాలని కోరారు. ఐఎఫ్‌టియు నాయకులు రామనాయుడు, గణమద్ది, రమణ శంకరయ్య, పాపయ్య పాల్గొన్నారు.

నెహ్రు నగర్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని నెహ్రు నగర్ గ్రామంలో టిడిపి నందికొట్కూరు నియోజవర్గం నాయకులు బండి జయరాజ్ ఇంటింటికి తెలుగుదేశం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని



సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి జయరాజు మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరికి భరోసా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు హేమ సుందర్ రాజు, నరసింహారెడ్డి, రంగస్వామి, వెంకట స్వామి గౌడ్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలాలయంలో నూతన గుడి నిర్మాణం

ప్రజాశక్తి - రుద్రవరం

మండల పరిధిలోని కొండమాయపల్లె పంచాయతీ పరిధిలోని వెలగలపల్లె గ్రామ పొలిమేరలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి బాలాలయంలో నూతన గుడి నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ నిర్వాహకులు సింగతల మధుసూదన్ రెడ్డి, లింగం వెంకట రంగనాయకు లు శెట్టి, కానాల ఈడిగ నరసింహులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం బాలాలయంలో ఉన్నటువంటి పాత శ్రీ వెంకటేశ్వర స్వామిని ఇప్పటివరకు రేకుల షెడ్డులో ఉంచి పూజలు చేయడం జరిగేదన్నారు. పాత వెంకటేశ్వర స్వామి ఉన్నటువంటి రేకుల షెడ్డు ను తొలగించామని నూతన గుడి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గుడి నిర్మాణం కోసం దాతలు సహకరించాలని వారు కోరారు.



శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి

రైల్వే పట్టాలపై యువకుడి మృతదేహం

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్ల పట్టణం రైల్వే స్టేషన్‌కు సుమారు కిలోమీటర్ దూరంలో నంద్యాల వైపు వెళ్లే రైల్వే ట్రాక్‌పై అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. వివరాల మేరకు బేతంచెర్ల పట్టణంలోని గౌరీపేటకు చెందిన షరీఫ్ కుమారుడు ఇమ్రాన్(23) బేతంచెర్ల పట్టణంలోని పెట్రోల్ బంక్ లో పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. సోమవారం ఉదయం బేతంచర్ల నుండి నంద్యాలకు వెళ్లే రైల్వే ట్రాక్ మధ్యలో ఇమ్రాన్ మృతదేహం లభిచడంతో ఎవరైనా చంపి రైల్వే ట్రాక్ పడేశారా? ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోనంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



రైల్వే ట్రాక్‌పై పడిన మృతదేహం

గాంధీ ఆశయాలను అలవర్చుకోవాలి

(5వ పేజీ తరువాయి...) మిట్ట కందల మహబతుల గౌస్, లాజం కలిముల్లా, తదితరులు పాల్గొన్నారు. **డోన్:** పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకల్లో యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.వెంకట సుబ్బారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు బివైమహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి సుబ్బారాయుడు,లక్ష్మీ కాంత రెడ్డి,భాస్కర్ రెడ్డి, రఘునాథ్,బొజ్జన్న,చంద్రమోహన్,ప్రసాద్, పద్మనాభ రెడ్డి,సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు. **ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో..** పాత బస్టాండ్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు శైలజారెడ్డి,ఝాన్సీ,శారదదేవి,శాంతి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల రూరల్:** గాంధీ జయంతిని పురస్కరించుకొని నంద్యాల లోని గాంధీ చౌక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి నంది విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ రామరాజు, సభ్యులు డా. నాగరాజు, గురుస్వామి, నాగేష్, గోపాల్ తదితరులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. **ఆళ్లగడ్డ:** స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను తాలుకా జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. **ప్యాపిలి :** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని పంచాయతీ కార్యాలయం నందు జయంతి వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామ రెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ పుల్లారెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు బోరా మల్లికార్జునరెడ్డి సర్పంచి లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ సత్య అహింస మార్గాలను చూపారన్నారు. కార్యక్రమంలో జంగం చంద్ర య్య, తిమ్మారెడ్డి, మత్తు బాబా సాహెబ్,ఏపీ ఓ రమణ, ఈవో శివకుమార్, ప్రభాకర్ రెడ్డి,నిజాముద్దీన్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. **సంజామల:** ఎంపీడీవో కార్యాలయంలో మండలాధ్యక్షురాలు పోచ రమాదేవి, ఎంపీడీవో నాగ కుమార్, తాసిల్దారు కార్యాలయంలో, పోలీస్ స్టేషన్‌లో గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **బండి ఆత్మకూర్:** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఎంపీడీవో వాసుదేవ గుప్తా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎర్రగుంట్ల గ్రామంలో సర్పంచ్ శ్వేతకుమారి, వైకాపా నాయకుడు ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ఆయేషా, కడమల కాల్వ గ్రామంలో సర్పంచ్ మేరీ పుష్పాంజలి వైకాపా నాయకులు ఏసురత్నం, ఏ కోడూరు గ్రామంలో సర్పంచ్ జ్ఞానాభరణం పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, గాలి చెన్నయ్యపాలెంలో సర్పంచ్ కంచర్ల శోభారాణి, ఉపసర్పంచ్ కంచర్ల చిన్న లింగారెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. గ్రామసభలు నిర్వహించి స్వచ్ఛభారత్ కార్మికులను సన్మానం చేశారు. **నంద్యాల :** రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్. రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల గాంధీ చౌక్‌లో గాంధీ విగ్రహంకు నివాళులు అర్పించారు. వై.యన్.రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు రాయలసీమ నీటి హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ఏరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, మహేశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల:** మండలంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో జడ్పిటిసి పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న , ఎంపీడీవో వెంకటరమణ, ఈవో ఆర్ డి నాగేంద్రయ్య గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. సూపరింటెంట్ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ గణేష్, తదితరులు పాల్గొన్నారు. **రుద్రవరం:** గాంధీజీ జయంతి సందర్భంగా తాసిల్దార్ రవీంద్రప్రసాద్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డిలు వారివారి కార్యాలయాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఎంపీపీ బాలస్వామి, ఏవో వరలక్ష్మి, ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ, సీనియర్ అసిస్టెంట్, షద్రక్ బాబు, జూనియర్ అసిస్టెంట్, ఈద్ రూస్ బాష, ఉపాధి ఏపీవో ప్రతాప్,వైసిపి నాయకుడు చంద్రశేఖర్ రెడ్డి, విఆర్‌ఓ వెంకటరమణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు కమిషనర్ రమేష్ బాబు, స్థానిక ఎండిఓ కార్యాలయం నందు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో వెంగన్న, ఈవోఆర్‌డి రంగనాయక్,వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ మురళీ కృష్ణ, కౌన్సిలర్లు ఇబ్రహీం, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. **అవుకు:** మండలంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహం వద్ద వైస్ ఎంపీపీ రామప్ప, ఎంఈఓ శ్రీధర్ రావు నివాళులు అర్పించారు. **నందికొట్కూరు టౌన్ :** జూపాడు బంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామ బస్టాండ్ ఆవరణంలో సర్పంచ్ మాధవరం ప్రకాశం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం. కర్ణ, రైతు సంఘం నాయకులు టీ రసూల్, వైస్ ప్రెసిడెంట్ అనకలి పెద్దన్న పాల్గొన్నారు. **పాములపాడు :** మండలంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో స్వచ్ఛ కార్మికులను వైసీపీ మండల అధ్యక్షులు రామలింగేశ్వర రెడ్డి, సర్పంచ్ వరప్రసాదరావు, అధికారులు సన్మానించారు. గ్రామాలలో గాంధీ జయంతి వేడుకల్లో సర్పంచులు చంద్రారెడ్డి నాయని సావిత్రమ్మ మేకల భాగ్యమ్మ, మాణిక్యమ్మ, అత్తరుని సాబీ, లత, బాల మల్లేశ్వర్ రెడ్డి, మంగమ్మ బాయ్, రామస్వామి ఎంపీటీసీ వెంకటేశ్వర్లు ఏపీవో విమలమ్మ, పంచాయతీ కార్యదర్శులు పుల్లయ్య, నాగార్జున రెడ్డి, తిప్పన్న, ప్రభాకర్, కృష్ణప్రియ, శివలింగం నాయకులు వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు. భానుముక్కల గ్రామంలో ఉపాధి పనులపై గ్రామసభ నిర్వహించి పనులు గుర్తించారు. వీఆర్వో హుస్సేన్ రీ సర్వేలో రైతులు పాల్గొని సర్వే బృందానికి సహకరించాలని కోరారు.

బనగానపల్లె : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మధుసూదన్ రావు, ప్రధాన కార్యదర్శి మల్లికా ర్జున, కోశాధికారి శివయ్య, ఉపాధ్యక్షులు రామ మద్దిలేటి ఆధ్వర్యంలో, కాపులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో, పాతపాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ బెడదల మహేశ్వర ఆధ్వర్యంలో, పట్టణంలోని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాధవస్వామి జిల్లా సహ అధ్యక్షులు మధుసూదన్ రావు మండల అధ్యక్షులు వెంకట కృష్ణుడుల ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **నందికొట్కూరు:** నందికొట్కూరు పట్టణంలోని ఎండియు ఆపరేటర్స్ అసోసియేషన్ తరపున పట్టణ నిరాశయుల వసతి గృహంలో గాంధీ జయంతి సందర్భంగా కమిటీ తరపున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నందికొట్కూరు తాలూకా యూనియన్ ప్రెసిడెంట్ షేక్ కలీముల్లా, రంగస్వామి, ఇబ్రహీం ఖలీలుల్లా, మోహన్ బాబు, లక్ష్మయ్య పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో వామ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నూకల వాసంతి, నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బండారు లలిత ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. వామ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ స్వరూప ,జిల్లా సెక్రెటరీ విజయశాంతి పాల్గొన్నారు.

లియాఫీ ఆధ్వర్యంలో.. ఆత్మకూర్ : ఎల్ఐసి కార్యాలయం వద్ద గాంధీ జయంతి సందర్భంగా లీయఫీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మహబూబ్ బాషా, కలిముల, పుల్లయ్యలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐజి



శ్రీశైలం ప్రాజెక్ట్ : గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఐటిడిఎ పిఒ



ఆత్మకూరు: కార్మికులను సన్మానించి మెమొంటోలు అందించిన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంపి రషీద్



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు



పాములపాడు : కార్మికులను సన్మానిస్తున్న వైసిపి మండల అధ్యక్షుడు రామలింగేశ్వర రెడ్డి



చాగలమర్రి : గ్రామసభలో మాట్లాడుతున్న పిడి



అవుకు: గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్యులు



డోన్ : ఇన్నర్‌వీల్ ఆధ్వర్యంలో..



బండి ఆత్మకూర్:



డోన్ : యుటిఎఫ్ ఆధ్వర్యంలో.. గాంధీ, శాస్త్రీ చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న నేతలు



ఆళ్లగడ్డ: నివాళులర్పిస్తున్న అమీర్ బాషా, శ్రీనాథ్ రెడ్డి

చాగలమర్రిలో మా ఊరి సిన్మా టీం సందడి

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలో మా ఊరి సిన్మా చిత్రం ఈ నెల 12వ తేదీ రిలీజ్ కానున్న నేపథ్యంలో సిన్మా టీమ్ సందడి చేశారు. చాగలమర్రి గ్రామంలోని స్థానిక చైతన్య భారతీ పాఠశాల వేదిక చేసుకొని అక్కడ మా ఊరి సిన్మా టీమ్ హీరో పులివెందుల మహేష్ , హరి లు కలిసి సిన్మా ప్రమోషన్స్ చేశారు. చిత్రంలోని ఆర్టిస్టులు చాగలమర్రి మండలం గొట్లురు గ్రామానికి నుంచి రమేష్ చిత్రం లో విభిన్నమైన పాత్రలో కనిపిస్తున్నారు. హీరో పులివెందుల మహేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ సిన్మా లు ఎందుకు రా అని అంటున్నారని మనం పట్టించుకోవద్దు మన పని మనం చేసుకుంటూ వెళ్ళాలని కోరారు. ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాము అని తెలిపారు.మేము చిన్నగా యూట్యూబ్ లో కామెడీ వీడియోలు తీసుకుంటూ అలాగే కామెడీ రీల్స్ చేస్తూ ప్రతి ఒక్కరి మన్ననలను పొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య భారతీ పాఠశాల కరెస్పాండెంట్ మల్లికార్జున రావు, మా ఊరి సిన్మా హీరో పులివెందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మా సిన్మా టీం యూనిట్ సభ్యులు